ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 21ST DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 261 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 21 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 261 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

**ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి**

న్యూయార్క్,డిసెంబర్20 సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు.

# ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు డౌటే

- కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు
- తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్




హైదరాబాద్,డిసెంబర్20 (అక్షరం న్యూస్)

ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు

➤ మిగతా 2వ పేజిలో..

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

**కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా**



న్యూఢిల్లీ,డిసెంబర్20(అక్షరం న్యూస్)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్ ఆర్ఈజీఏ స్థానే కేంద్రం

➤ మిగతా 2వ పేజిలో..

# మత విద్వేషాలను అణచివేస్తాం

- ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు.. కర్ణాటక తరహాలో చట్టం తెస్తాం
- అన్ని మతాలకు సమాన గౌరవం కల్పిస్తాం
- ప్రేమను పంచాలి.. శాంతిని పెంచాలనే ప్రభువు బోధనలే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి
- సంక్షేమంలో తెలంగాణను నంబర్‌వన్ చేస్తాం
- స్మశానాల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం
- ఎల్బీస్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 20 (అక్షరం న్యూస్) తెలంగాణలో మత విద్వేషాలకు తావులేదని, ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మత ప్రాతిపదికన దాడులు చేయాలని చూసిన వారిని, అలాంటి ఘటనలను ప్రభుత్వం అణచివేసిందని తెలిపారు. ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా కర్ణాటక తరహాలో శాసనసభలో చట్టం తెస్తామని ప్రకటించారు. ఎవరైనా ఇతర మతాలను కించపరిచేలా ప్రసంగించినా, దాడులకు పాల్పడినా కఠినంగా శిక్షించడానికి ఉన్న చట్టాలను కూడా సవరిస్తామని, అన్ని మతాలకు సమాన గౌరవాన్ని కల్పిస్తామని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని, ద్వేషించే వారిని కూడా ప్రేమించాలన్న ఏసు క్రీస్తు బోధనలే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి అని పేర్కొన్నారు. శనివారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై కీలక ప్రసంగం చేశారు. మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదని, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. క్రైస్తవ, ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న స్మశానవాటికల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబరు నెల కేవలం క్రైస్తవులకే కాకుండా.. తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఒక మిరాకిల్ మంత్ అని సీఎం అభివర్ణించారు. తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ పుట్టిన నెల, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నెల కూడా ఇదేనని గుర్తుచేశారు.

### అడ్డంకులు ఎదురైనా తగ్గం..

ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా వెనక్కి తగ్గకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. "రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇళ్లలో వెలుగులు నింపాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ

➤ మిగతా 2వ పేజిలో..



# బెంగాల్లో మహా జంగిల్ రాజ్

- చొరబాటుదారులకు అండగా మమత
- విరుచుకు పడ్డ ప్రధాని మోడీ

కోల్‌కతా,డిసెంబర్20(అక్షరం న్యూస్)

తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదా రులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు

➤ మిగతా 2వ పేజిలో..

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ



- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

హైదరాబాద్,డిసెంబర్20తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్

➤ మిగతా 2వ పేజిలో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

- ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం
- ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు

హైదరాబాద్,డిసెంబర్20 తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు.వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు

➤ మిగతా 2వ పేజిలో..

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

**రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం**

హైదరాబాద్,డిసెంబర్20 (అక్షరం న్యూస్) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వో వర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సం దర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రో జుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు.

# బెంగాల్లో మహా జంగిల్ రాజ్

➢ మొదటి పేజీ తరువాయి

రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

## పొగమంచు..ప్రతికూల వాతావరణం

### మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు

కోల్‌కతా,డిసెంబర్20 పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్-34లోని బరజగులి-కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్-బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌లు కోల్‌కతా, సిలిగురి(ఐనీ÷ఖజీబిజీ జీనిట ÷హత్గి÷తిణబీసతి) మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు. ప్రత్నామ్నాయంగా రోడ్డు మార్గాన వెళ్లాలనుకున్నా.. ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీంతో.. విమానాశ్రయంలోనోని వీఐపీ లాంచ్ నుంచే వర్చువల్(÷ఎతిసబిబీజీ)గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మోదీ. ఈ పర్యటన ముగిశాక రెండు రోజుల పాటు అస్సామ్‌కు వెళ్లనున్నారు.

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

➢ మొదటి పేజీ తరువాయి

నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టం÷-ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

➢ మొదటి పేజీ తరువాయి

తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో ఉపాధి వలసలకు క్లళెం పడిందని, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే

➢ మొదటి పేజీ తరువాయి

తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు.్గ ÷నాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో్గ ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

## మత విద్వేషాలను అణచివేస్తాం

ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం. రాష్ట్రంలోని 3కోట్ల 10 లక్షల మందిని మా కుటుంబ సభ్యులుగా భావించి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. రుణమాఫీ చేయడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి వ్యవసాయాన్ని పండగలా మార్చాం" అని రేవంత్‌రెడ్డి వివరించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ విద్యకు, సాగునీటి రంగాలకు ప్రాధాన్యమిస్తే.. క్రిస్టియన్ మిషనరీలు ఒక యజ్ఞంలా విద్య, వైద్య రంగాల్లో పేదలకు విశేష సేవలందించాయని కొనియాడారు. ప్రభుత్వంతో పోటీపడి వారు చేసిన సామాజిక సేవ అభినందనీయమన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రకటించారు. సంక్షేమంలో, అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్రిస్మస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజారుద్దీన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులపై అదానీ గ్రూప్.. గుత్తాధిపత్యం!

- ఇప్పటికే అదానీ చేతిలో 8 భారత విమానాశ్రయాలు
- మరో 12 ఎయిర్‌పోర్టులు చేజిక్కించుకొనే యత్నాలు
- అప్పగించేందుకు సుముఖంగా మోదీ సర్కారు?

హైదరాబాద్, డిసెంబర్ 20 ఇటీవల ఎయిర్ ఇండిగో సంక్షోభం కారణంగా దేశంలోని లక్షలాది మంది విమాన ప్రయాణికులు ఎదుర్కొన్న ప్రయాణ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. దీనంతటికీ దేశీయ విమానయాన రంగంలో ఇండిగో సంస్థకు ఉన్న గుత్తాధిపపత్యమే కారణమని, ఆ సంస్థ తప్పు చేసిందని తెలిసినా ప్రభుత్వం తక్షణం ఏ చర్యలూ తీసుకోలేని నిస్సహాయ స్థితిలో పడిందని అటు ప్రభుత్వ పెద్దలు, ఇటు మేధావులు, నిపుణులు కూడా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్వహణలో గుత్తాధిపత్యం సాధించి అతిపెద్ద ఎయిర్‌పోర్టు ఆపరేటర్‌గా అవతరించిన అదానీ గ్రూప్‌పై ఇప్పుడు అందరూ దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలు విమానాశ్రయాలను చేజిక్కించుకున్న అదానీ గ్రూప్ గుత్తాధిపత్యాన్ని పలువురు వేలెత్తి చూపుతున్నారు.వైమానిక రంగంలో మరో పెను సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. విమానాశ్రయాల నిర్వహణలో ఎలాంటి అనుభవం లేని అదానీ గ్రూప్.. మోదీ పాలనలో దేశంలోనే రెండో అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా అవతరించింది. రెండేండ్ల స్వల్ప వ్యవధిలోనే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 ఎయిర్‌పోర్టులను చేజిక్కించుకొంది. అంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 12 విమానాశ్రయాలను కూడా తమ ఖాతాలో వేసుకొని, దేశంలోనే నంబర్ వన్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా మారేందుకు అడుగులు వేస్తున్నది. అదానీ గ్రూప్ కోసం ఇప్పటికే వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను కారుచౌకగా కట్టబెట్టిన కేంద్రంలోని బీజేపీ సర్కారు.. మరో డజను ఎయిర్‌పోర్టులను కూడా కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామంపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లైంగక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

మహబూబ్‌నగర్,డిసెంబర్20 జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో జరిగిన యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ డి. జానకి వెల్లడించారు. శనివారం మూసాపేట పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను ఆమె వెల్లడించారు. ఈ కేసులో నిందితుడిగా సంగు విష్ణు అలియాస్ ఇంటెంకి విష్ణు అలియస్ వాకిటి విష్ణుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 17న రాత్రి ఎస్సీ కులానికి చెందిన యువతిపై అత్యాచారం చేయడంతో ఆమె అపస్మారకంలోకి వెళ్లిందన్నారు. బాధితురాలని నిందితుడు, ఆమె బంధువు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయిందని వివరించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం నిందితుడిని అరెస్టు చేశామని వెల్లడించారు.

## రైలునుంచి జారిపడి నవదంపతుల మృతి

హైదరాబాద్,డిసెంబర్20 :యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో హృదయవిదారకర ఘటన చోటు చేసుకుంది. యాదగిరిగుట్ట (మ) వంగపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి నవ దంపతులు మృతి చెందారు. మృతులు ఆంధ్రప్రదేశ్ పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సింహాచలం, భవానిగా గుర్తించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ బంధువుల ఇంటికి వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఈ ఇద్దరికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వరుడు, వధువు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్ట్ అనంతరం మృతదేహాలను సొంత గ్రామాలకు తరలించనున్నారు. ఈ ఘటన ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? అనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కమాన్ పూర్ ఎంపీడీవో గా పని చేస్తున్న సమయంలో అవకతవకలు



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-20 అక్షరం న్యూస్‌బీ

ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తూ లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం తిరుపతి విచారణ సమయంలో అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలిత కు అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రిన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి లలిత ఎంపీడీవో పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి లలిత నుంచి సహకారం లభించ లేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 20 / అక్షరం న్యూస్:

మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన జిలకర లింగయ్య (85) అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు.కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయిన లింగయ్య ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు.చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో,ఆయన కుమారుడు జిలకర రమేష్ డిసెంబర్ 19న కాల్వ శ్రీరాంపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.రమేష్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.వృద్ధుడు జిలకర లింగయ్య ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు లేదా జిలకర రమేష్ నంబర్ 91213 48522 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై వెంకటేష్ కోరారు.

## కేర్ టేకర్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్:

మండలంలోని మల్యాల గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం నందు ఓపెన్ కేటగిరిలో కేర్ టేకర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని దీనికి విద్యా అర్హతగా ఏదై డిగ్రీతో బి.ఎడ్, డిఎడ్ అర్హత కలిగి ఉండాలని దరఖాస్తు స్వీకరణ తిథులుగా 21 వ తేదీ నుండి 23 వరకు ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను మల్యాల పాఠశాల ప్రిన్సిపల్ కు అందించవలసిందిగా ఎంఈఓ సిరిమల్లె మహేష్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :-తాళ్ల పూస పెల్లి అయ్యప్ప స్వాములు ఇరుముడి కొట్టుకునే శబరిమలై బయలుదేరడం జరిగింది గురు స్వామి నరేటి కొమరయ్య గౌడ్ పోతకంసుధాకర్ గురుస్వామి బోయిన ఉప్పలయ్య గురుస్వామి కరుణాకర్ గురుస్వామి డీజే లింగా గురుస్వామి గురు స్వాముల ఆధ్వర్యంలో స్వాములందరూ శబరిమల బయలుదేరి అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరూ స్వాములు సివిల్ స్వాములు స్వాములు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయప్ప స్వామి నీ మనసారా కోరుకుంటున్నాం స్వామియే శరణమయ్యప్ప తాళ్లపూస పల్లి అయ్యప్ప స్వాములు ఈ సందర్భంగా కోరుకున్నారు.

# మేడిపల్లి రైతు వేదికలో ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు అవగాహన



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ మేడిపల్లి రైతు వేదికలో శనివారం రోజున రామగుండం మండల్ అగ్రికల్చర్ అధికారి కె ప్రకాష్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ అనే యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ఒకటోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రైతులను రాజు గా చెయ్యడమే లక్ష్యంగా పనిచేస్తుందని గత తెరాస పాలనలో రైతులు యూరియా బస్తాలు కొనాలంటే తెల్లవారుజామున నాలుగు గంటలకు లేచి షాప్ ముందు చెప్పులు లైన్ లో పెట్టి వచ్చే పరిస్థితి ఉండేదాన్ని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినాక అనుదినం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతులకు యూరియా అందుబాటులోకి తేవడానికి ఒక మంచి సంకల్పం చేశారని ప్రతి జిల్లాలో ఎక్కడ ఏ షాప్ లో ఎంత యూరియా స్టాక్ ఉన్నదని తెలుసుకోవడానికి ఫెర్టిలైజర్ అనే యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు యూరియా కొనుగోలు చెయ్యాడానికి చాలా సులభంగా ఉంటుదని దళారులు రైతులను మోసం చేసే అవకాశం లేకుండా ఫెర్టిలైజర్ అనే యాప్ ను రూపకల్పన చేయడం జరిగిందని మల్లేష్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుండి యూరియా బస్తాలు కొనుగోలు చేయవచ్చని రైతులకు అందుబాటులో ఉన్న షాపుల్లో స్టాక్ ఉందా లేదా అనే విషయం కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని రైతులకు ఇంత చక్కని సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,బట్టి విక్రమార్కగారికి రాష్ట్ర మంత్రులు అందరికీ మరియు మన రామగుండం డైనమిక్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారికి ఒకటోవ డివిజన్ మేడిపల్లి రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి కె శ్రీకాంత్,డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుడ్రాల మల్లేష్ యాదవ్,రవికంటి నాగరాజు,తో పాటు రైతులు పాల్గొన్నారు .

## కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యాల హరీష్ రెడ్డి

- చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా..!
- కాలుష్య కోరల నుండి నగరాన్ని కాపాడుకుందాం: వ్యాల్ల హరీష్ రెడ్డి.



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సమావేశం శనివారం గోదావరిఖని స్వాగత్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే అధ్యక్షులుగా ఎస్ కె మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి ఇస్మాయిల్ బాబా, ముఖ్య సలహాదారులుగా ఎండి జాహిద్ పాష, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె కిషన్ సింగ్, కోశాధికారిగా ఎండి ముజాహిద్, సలహాదారులుగా బూరుగు వంశీకృష్ణ, సంయుక్త కార్యదర్శి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా నయీమ్, అంకుష్, తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్, ఎస్ డి ఇమామ్, ఎండి సాహిత్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు, కార్యవర్గాన్ని అతిధులు సత్కరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక రంగ క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని, కాలుష్య కోరల నుండి బయటపడేందుకు, సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని ప్రస్తుత పాలకుల దౌర్జన్యాలకు కూల్చివేతలకు నిర్వీర్యమైన వ్యాపారాలను తిరిగి నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు తనతో కలిసి రావాలని కోరారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంతో పేరుగాంచిందని ఇప్పుడు మాఫియాకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నూతన కలుషితం లేని ఉపాధి అవకాశాలు గల ఐటీ, గ్రీన్ ప్రాజెక్టులు వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు యువత అనారోగ్య భారిన పడి చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారని దీని నుండి బయటపడేందుకు ప్రజా పాలన పేరుతో ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్న పాలకులను తరిమికొట్టేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యాల్ల హరీష్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్,బోట్ల పోషం, శ్రీ హరి, నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గొర్రె నర్సింగ్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, కడర్ల శ్రీధర్, బండి రాజు, షరీఫ్, అంజయ్య, చందపాషా, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతం మూరెడు....చాకిరి బారెడు

- సింగరేణి సంస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు
- కాంట్రాక్టు కార్మికుల 2023-24-25 సీఎం పిఎఫ్ లెక్కలు ఏవీ ...?
- సీఎం పిఎఫ్ లెక్కలు తెలియక కార్మికుల్లో ఆందోళన..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 20/ అక్షరం న్యూస్:

సింగరేణి కాలరీస్ సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. రోజంతా కఠినమైన పనులు చేస్తూ సంస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నా, వారికి అందుతున్న జీతం మాత్రం కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. పనిభారం అధికంగా ఉండటంతో పాటు భద్రతా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, వేతనాల్లో తగిన పెరుగుదల లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా కొత్తగూడెం ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎం పిఎఫ్ 2023-24-25 లెక్కలు తెలియక కార్మికుల ఆందోళన పడుతున్నారు . కార్మికుల సీఎం పిఎఫ్ నిధుల లెక్కలు చెప్పాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తిస్తున్నారు. కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించినటువంటి సీఎం పిఎఫ్ లెక్కలు తెలియ చేయలేకపోవడం గమనార్హం.. ప్రతి సంవత్సరం మార్చి నుండి మార్చి అయిపోయాక కార్మికులకు తమ ఖాతాలో ఉన్నటువంటి డబ్బులు అధికారులు తెలియజేయాలి. కానీ గత మూడు సంవత్సరాల నుండి సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ కార్మికులకు తమ తమ లెక్కలను తెలియజేయలేకపోతున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీతం మూరెడు చాకిరి బారెడు అయినప్పటికీ కొంత డబ్బు సీఎం పిఎఫ్ లో జమ అవుతుందనే ఉద్దేశంతో పని చేస్తున్నారు. కానీ మూడు సంవత్సరాల నుండి లెక్కలు తెలియక అసలు డబ్బులు జమ అవుతున్నాయా లేవా అనే ఆందోళనలో కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మేలుకొని కాంట్రాక్టు కార్మికులకు తమ ఖాతాలో జమ అయినటువంటి సీఎం పీఎఫ్ నిధుల లెక్కలు తెలియజేయాలని కాంట్రాక్ట్ కార్మికులు కోరుతున్నారు.

## మున్సిపాలిటీలో పోటీకి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి

- కొట్టం అంజయ్య ఉమ్మడి కేసముద్రం మండల సబ్ డివిజన్ కార్యదర్శి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :- మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి కొట్టం అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నిన్నగాక మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించిన అనే సంతోషంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలకు జనవరి లో నిర్వహిస్తామని ప్రకటించారు ఈ సందర్భంగా కే సముద్రం మున్సిపాలిటీ నూతనంగా జరగబోయే ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అధిక సీట్లలో పోటీ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ నాయకులు బొమ్మగాని వెంకన్న,హమాలి యూనియన్ నాయకులు బండి రాజు, బద్రు ,సిట్ల సంజీవ , బట్ట చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :–డిసెంబర్ 26న జరిగే సిపిఐ ఆవిర్భావాన్ని దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. శనివారం కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం గుండెల కొమరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925 సంవత్సరంలో కాన్పూర్లో సిపిఐ ఆర్భవించిందన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ చెర నుంచి మాతృభూమిని విముక్తి చేయాలని, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని సిపిఐ పోరాడిందన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో అనేక త్యాగాలు, బలిదానాలతో పాటు అనేక కుట్ర కేసులను సిపిఐ నాయకులపై బ్రిటిష్ ప్రభుత్వం జైలు పంపించిందన్నారు. కార్మికులకు రైతులకు చట్టాలు కావాలని పోరాటం చేసిందన్నారు. అందరికీ విద్యా వైద్యం ఉచితంగా అందించాలని, బ్యాంకులను జాతీయ కరణ చేయాలని, 18 సంవత్సరాల నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించాలని పోరాడింది సిపిఐ పార్టీ మాత్రమే అని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచి 3,500 గ్రామాలను విముక్తి చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ కీలకపాత్ర వహించిందన్నారు. దేశంలోని బిజెపి సర్కార్ మతం పేరుతో ఘర్షణలు రేపుతూ, కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు దేశ సంపదను ధారధతం చేస్తుందన్నారు. వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర గలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో డిసెంబర్ 26న జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూజారి రవి, చొప్పరి వెంకటయ్య, దాసరి సాయిలు, మంగి సురేష్, దాసరి యాకయ్య, శ్రీను, చొప్పరి దేవేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :–కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దాసు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాసు రాజు మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి అని ప్రిన్సిపాల్ రాజు అన్నారు. జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం కార్ మెకానిక్, షోరూమ్ హెూస్టు, ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి ఉద్యోగ అవకాశాల కోసం ఉన్న ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు 100 శాతం చూపిస్తున్నాం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృత్తి విద్యా కోర్స్ నందు ఉద్యోగ అవకాశాల వేదికలో హైదరాబాద్ సెంటర్ శిక్షణ నిపుణులు భాను ప్రకాష్, సామాజిక మాధ్యమాల నిర్వహకులు హరి, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.











## పలు అభివృద్ధి, పారిశుధ్య అంశాలపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పరిశీలన



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్

ఈరోజు మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీర బుచ్చయ్య హనుమంతుని పేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, సేవలపై ఆయన సమగ్రంగా పరిశీలన చేపట్టారు. గ్రామంలో రెగ్యులర్ శానిటేషన్, గార్బేజ్ కలెక్షన్ వ్యవస్థ, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణను ఆయన పరిశీలించి, నిబంధనల ప్రకారం పనులు సాగుతున్నాయా లేదా అన్న విషయాలను సమీక్షించారు. అలాగే గ్రామపంచాయతీ షెడ్డు వాడకము, వైకుంఠధామం వినియోగం, నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అదేవిధంగా జీపీ నర్సరీ కార్యకలాపాలు, పన్నుల వసూలు (టాక్స్ కలెక్షన్) స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పారిశుధ్యం, పన్నుల వసూలులో నిర్లక్ష్యం ఉండరాదని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు మొబైల్ యాప్‌లో సకాలంలో అప్‌డేట్ చేయాలని, రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న వైద్యులు, నర్సింగ్, ఆసుపత్రి సిబ్బంది




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ అనిత ప్రియదర్శిని, నర్సింగ్ సిబ్బంది పద్మ, హెడ్ నర్సులు బేబీ రాణి, భవానితో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించి, సేవా భావం, ప్రేమ, సహానుభూతి వంటి విలువలు వైద్య వృత్తిలో మరింత అవసరమని పేర్కొన్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగగా, క్రిస్మస్ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

## గణితం జీవితానికి వెలుగునిచ్చే దారి

- కాలేరు యాదగిరి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు తెలంగాణ గణిత ఫోరం, విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో 05 మంది బాలురు12 మంది బాలికలు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ అనంతరం మండల శాఖ అధ్యక్షులు తండ సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ గణితం జీవితానికి వెలుగునిచ్చే మార్గమని కొనియాడారు. అతిథులు మాట్లాడుతూ ఆధునిక కాలంలో గణితం లేకుండా జీవితాన్ని ఊహించలేవని, గణితం కేవలం సంఖ్యలు సూత్రాలు మాత్రమే కాకుండా ఆలోచన శక్తిని, తార్కికతను, సమస్యల పరిష్కారాన్ని చూపుతోందని సూచించారు. అందుకనే విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తిగా నేర్చుకుంటే వారి భవిష్యత్తు బంగారు మయమవుతుందని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆంగ్ల మీడియంలోప్రథమబహుమతి డి హరిని జడ్.పి.హెచ్.ఎస్ కల్వల ,ద్వితీయ బహుమతిని మనోహర్ జడ్పిహెచ్ఎస్ తాళ్ల పూస పల్లి, మరియు తృతీయ బహుమతి కే అక్షయ జెడ్పిహెచ్ఎస్ పెనుగొండ గెలుచుకొని జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ఎంపిక కావడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, టాలెంట్ టెస్ట్ జిల్లా పరిశీలకులు పాండురంగ, దుర్గాప్రసాద్, టీఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి రాచకొండ ఏకాంబరం, కోశాధికారి ఆకుల మధు, గణిత ఉపాధ్యాయులు ధనుసరి ఎలేంద్ర, జె.వీరస్వామి, ఈ శ్రీనివాస్, ఆర్ యాదగిరి, ఎం బీముడు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, వి. నాగేందర్, ఆర్ బిక్షపతి, వి రాజేంద్ర చారి, వి రాము, కే రాములు, ఎండి జుబేర్ అలీ, ఎస్ రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిర్ర యాకాంతం గౌడ్ దంపతులను సన్మానించిన పిడిఎస్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు

- బనిశెట్టి విజయ వెంకటేష్‌లు
- నిరుపేద విద్యార్థులకు పూలబాట వెయ్యాలి.



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :–మండల ప్రాంతంలో 19 సంవత్సరాలుగా విద్య బోధన చేస్తూ విద్యార్థులను అనేకులను ఉన్నత స్థితిలోకి తీర్చినటువంటి విద్యావేత్త శ్రీ వివేకానంద స్కూల్ యాజమాన్యం అధిపతి చిర్ర ఏకాంతం గౌడ్ నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో జరిగిన సర్పంచి ఎలక్షన్లో గత పది సంవత్సరాలుగా ఆ గ్రామానికి చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపించడం ఆ గ్రామ అభివృద్ధికి తోడ్పాటుగా అవుతుందని విద్యాదానంలో అనేక ఆటుపోట్లలో ఎదుర్కొంటూ జిల్లాలోనే ఒక ఉన్నత శ్రేణి విద్యను అందించే పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడం ఒక గ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం ఆనందదాయకమని, దీని వెనుక కష్టాలలో నష్టాల్లో ఇబ్బందుల్లో తోడున్న తనకు స్నేహితునిగా వెన్నంటున్న యాకాంతం గౌడ్ సతీమణి విజయ ఎంతో కృషి ఉందని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదబనిశెట్టిర్శి, విజయ వెంకటేష్ తెలిపారు, రాబోయే రోజుల్లో విద్యార్థులను ఇంకా ఉన్నతశ్రేణిలోకి తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు పూలబాట వేయాలని, అలాగే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కృషి చేయాలని అందుకు ఆ దేవుని దీవెనలు ప్రజల ఆశీర్వాదాలు మీకు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా బనిశెట్టి విజయ వెంకటేష్ లు తెలిపినారు. ఈ సందర్భంగా వారు వారిని ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లకు సన్మానం

- కలెక్టర్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేత



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలల పాటు అంకితభావంతో వాలంటీర్లుగా సేవలందించిన కే.స్వాతి, డి.సుజాత, జి.సరోజన, కె.రాజేంద్ర ప్రసాద్ లను శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువా కప్పి సన్మానించారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేసిన ఈ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్య ఆరోగ్యశాఖ తరఫున అనుభవ ధృవీకరణ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాదవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే విధంగా మరిన్ని వినూత్న కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగాలని, సామాజిక సేవలో ట్రస్ట్ భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవకు అంకితమైన ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, ట్రస్ట్ యొక్క భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాల నివారణ ....

# రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్



- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించా
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

పెద్దపల్లి, డిసెంబర్ 20:

సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని, దీనిపై రోడ్డు భద్రత మాసోత్సవాలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డీజే మహేష్ భగవత్ లతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల 2026 నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి మాసోత్సవాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని మంత్రి వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, జిల్లాలో రోడ్లపై తరచు ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ తన రక్షణ చర్యలను చేపట్టాలని మంత్రి సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆర్ బీ, మరియు పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను నెల రోజులకే పరిమితం కాకుండా అనే నిజం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలు రెగ్యులర్ గా ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. సగటున రోజుకు 18 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం సురక్షిత డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సిఎస్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

---

# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-20 అక్షరం న్యూస్

యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్ళచ్చని అన్నారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... బాధ్యతతో నిర్వహించాలి..





- డి.సి.హెచ్.ఎస్. డా'జి. రవిబాబు
- 40 మంది జిఎన్ఎం కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగావకాశాలు..
- డా"ఎస్.ఎల్.కాంతారావు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో నేడు థ్యాంక్స్ గివింగ్ మరియు ఫేర్వెల్ కార్యక్రమాన్ని జిఎన్ఎం నర్సింగ్ విద్యార్థినులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా"జి. రవిబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా" జి. రవిబాబు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిఎన్ఎం పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు ప్రఖ్యాతి చెందిన భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్. మరియు వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్లో క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థినులు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకుని, విదేశాల్లో సైతం ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపికకు తోడ్పడిన అధ్యాపకులను అభినందించినారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్ మరియు వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ మేనేజ్మెంట్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా"బి. సుబ్బరాజు, డా.యం.వి.కోటిరెడ్డి, ఎస్.ఎన్.వి.రామారావు, డా"ఆర్, చైతన్య,డా" పి.రాజశేఖర్, డా"జి.వి.వి. సుదర్శన్రావు, డా"వి. జయ భారతి, డా"వై. రాజశేఖర్ రెడ్డి, మారుతి కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# జనవరి 31 లోగా దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -20 అక్షరం న్యూస్

జనవరి 31 లోగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు తో పాటు కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం ,ఆదాయ ధ్రువీకరణ, పత్రం ఆధార్ కార్డు, 2 పాస్ సైజు ఫోటోలు ( అంగ వైకల్యం కనిపించినట్లు) , వైద్య ధ్రువీకరణ పత్రం, ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆన్ లైన్ లో %ప్ట్రీజూ:7/వశ్రీఖఅస్త్రుఖుఖువజూఖుం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేసుకొని, ఆ దరఖాస్తు ప్రింట్ తో పాఠశాల యొక్క ప్రభుత్వ గుర్తింపు పత్రం జత పరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు సమర్పించాలని, ఇతర వివరముల కోసం 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైరా నియోజకవర్గ పాస్టర్స్ ఇవాంజెలిస్ట్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/20 వైరా (అక్షరం న్యూస్)

నిస్సీ వైరా నియోజకవర్గ పాస్టర్స్ ఇవాంగెలిస్ట్ ఫెలోషి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందనితెలిపారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎల్. పీటర్ బాబు, వినోద్ కుమార్, ప్రెసిడెంట్ పీ. ఏసుదాసు, వైస్ ప్రెసిడెంట్ కె. సీమోను, సెక్రటరీ కె. చిన్న బాబు, జాయింట్ సెక్రటరీ జి. బాబు రావు ట్రెజరర్, ఎస్. వర్ధన్ బాబు కో ట్రెజరర్ పీ. నిరీక్షణకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం. జాషువా, గౌరవ సలహాదారులుగా :కె. జీవరత్నం, పీ. ఆశీర్వాదం, బి. సురేష్, కె. సురేష్, కె. నవీన్ కుమార్, జె. రవి, ఏరియా కమిటీ మెంబర్స్.టి. శ్యాంసన్, డి. సురేష్ లను కమిటీ వారు ఎన్నుకోవడం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# టేకుర్తి సర్పంచ్ గా ఎన్నికైన తోడేటి శ్రీనివాస్ ను సన్మానించిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి

కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 20/అక్షరం న్యూస్:

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి బలపరిచిన అభ్యర్థులు టేకుర్తి గ్రామ సర్పంచ్ గా తోడేటి శ్రీనివాస్ ని వార్డు వార్డ్ మెంబర్లుగా పైడిమల్ల రవీందర్ కన్నూరి మంజుల యమ రజిత మోతె లక్ష్మి మోతే కిషన్ తోడేటి శ్రీనివాస్ లను ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను మండలంలో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి అభ్యర్థులు గెలిచిన గ్రామాల్లో ఈటల రాజేందర్ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి పరుస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో బిజెపి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు మాదాస్ మొగిలి, తోడేటి హరీష్, తోడేటి రమేష్, మోటపోతుల బాలరాజు, మోటపోతుల రమేష్, శ్రీపతి రమేష్, నేరెళ్ల మొగిలి, శ్రీపతి శ్రీను పైడి స్వామి, మోటపోతుల శ్రీనివాస్, వడ్ల శ్రీను నాయకపు సుదర్శన్, తోడేటి మొగిలి, పైడిమల్ల శంకరయ్య, మోతే స్వామి, కన్నూరి కుమార్, కన్నూరి వాసు, చందు, జితేందర్, శ్రీమాన్, కోటగిరి జితేందర్, జగన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 20/ అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు శనివారం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించా రుఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పా ధ్యాయులు యు నాగేశ్వర్ అధ్యక్షత వ హించగా ముఖ్యఅతిథిగా సమాచార హ క్కు చట్ట పరిరక్షణకమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ (మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూ ర్తి) ఎంఏ సలీం హాజరై విద్యార్థులకు అవ గాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యా ర్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 పైన విద్యా హక్కు చట్టం తదితర చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారుఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్ జి ల్లాసలహాదారులుదండుగులలింగమయ్య, షేక్ మదర్ భాష ఎల్లారెడ్డి పట్టణ కార్యద ర్శి మహమ్మద్ ముజీబురెహమాన్ పాఠశా ల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు

# ఉపాధి హామీ స్థానంలో జి రామ్ జి బిల్లు ఆమోదం దేశ చరిత్రలోనే చీకటి రోజు

- **ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు**

కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 20 / అక్షరం న్యూస్: దేశంలోని కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కూలీలకు పని హక్కును చట్టబద్ధంగా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వార్యం చేస్తూ దాని స్థానంలో జి రామ్ జి 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయడం దేశ చరిత్రలోనే ఒక చీకటి రోజుగా మిగిలి పోతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు విమర్శించారు గ్రామీణ శ్రమ జీవుల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టి జాతిపిత మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించడం ద్వారా గ్రామీణ పేదలపై తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ బిల్లు ద్వారా గ్రామీణ శ్రమజీవుల ను ఉపాధి నుంచి దూరం చేసి భూస్వామ్య వర్గాలకు ఊడిగం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని గీస రాజు ఆరోపించారు కోట్లాదిమంది రైతు



కొ ా లీ లం

చే తి వృ త్తు దా ర ు లు

గ్రామీణ పేదల జీవితాలను ప్రభావితం చేసేంత కీలకమైన ఈ బిల్లును పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేసిన వాటిని పట్టించుకోకుండా ఏకపక్షంగా మెజార్టీ బలంతో బిల్లును ఆమోదింపజేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనమని అన్నారు మహాత్మా గాంధీ పేరును ప్రజల హృదయాలనుంచి తొలగించాలని కుట్రతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చెయ్యాలనే లక్ష్యంతోనే ఈ బిల్లును తీసుకువచ్చారని గీస రాజు వాక్యానించారు ఇప్పటివరకు ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం భరించాల్సిన 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలపై తీరని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు ఇది చివరికి గ్రామీణ పేదల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు గ్రామీణ శ్రమజీవుల హక్కులను కాపాడాలంటే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని రాజు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలు కూలీలు రైతులు సమైక్యంగా ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత..






- **రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి౫**
- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్**
- **జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)
రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని అన్నారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని మంత్రి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరు లోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని మంత్రి తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని మంత్రి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ క్రింద ప్రభుత్వ ఎక్స్గ్రేషియా కొరకు జిల్లా నుండి 25 క్లెయిమ్ లు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు, వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో వాహనాల విషయమై, ఫిట్ నెస్ లేని వాహనాలు, ఎంత కాలం నుండి ఉన్నవి, 6 నెలలకు పైగా ఫిట్ నెస్ లేకుండా ఉన్న వాహనాలు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

-

# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం..





- **ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆటో డ్రైవర్ బిడ్డ..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 వైరా (అక్షరం న్యూస్)
చదువుకు పేదరికం అడ్డు కాదని ఖమ్మం జిల్లా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యువతి మాగంటి సుమతి నిరూపించింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ఖమ్మం జిల్లా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన మాగంటి బలరాం, సులోచన దంపతులు తండ్రి ఆటో డ్రైవర్ గా తల్లి వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు.వీరికి కుమార్తె కుమారుడు ఉన్నారు. కుమార్తె మాగంటి సుమతి స్వగ్రామైన వల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఏడు వరకు,ఎనిమిది నుంచి పది వరకు మండల పరిధిలోని పాలడుగు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసించారు. కుమార్తె సుమతి చదువు పట్ల మక్కువ చూపించడంతో తల్లిదండ్రులు కష్టపడి ఆమెను ప్రోత్సహించారు. బాసర ట్రిబుల్ ఐటీలో ఇంటర్ బీటెక్ పూర్తి చేసిన సుమతి టీజీపీఎస్సీ పై మాకుసుమతి టీజీపీఎస్సీ పై మక్కువ చూపించింది. ఎటువంటి కోచింగ్ సెంటర్లకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే చదువుకుంటూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఉద్యోగ నియామక పరీక్షకు హాజరై రాష్ట్రస్థాయిలో 3127 వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ ఫోర్ లో 8వ ర్యాంకు, ఎస్సీ కేటగిరి లో 57వ ర్యాంక్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న విడుదల చేసిన గ్రూప్ 3 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది.నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తక్కువ వయసులో ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు స్థానికులు పలువురు ప్రముఖులు గ్రామ సర్పంచ్ మన్నెం హనుమంతరావు,వేమూరి పుల్లారావు లు హర్షం వ్యక్తం చేశారు. చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని, తన చదువుకు అమ్మ నాన్న లే ప్రోత్సహించారని, భవిష్యత్తులో ఐఏఎస్ లక్ష్యంగా పెట్టుకున్నానని కలెక్టర్గా పలువురికి సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. తండ్రి బలరాం మాట్లాడుతూ ఇద్దరు పిల్లల్ని మనోధైర్యం కోల్పోకుండా ఉన్నత విద్య కోసం కష్టపడి చదివించానని, కుమార్తె సుమతి చిన్నతనం నుండి చదువులో మంచి ర్యాంకులు సాధించిందని ఆమె పట్టుదల చూసి ఉన్నత విద్య చదివించేందుకు సహాయం చేశామని, తన కుమార్తె కలెక్టర్గా చూడడమే తన ఆశని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం౫% మండల పార్టీ అధ్యక్ష పదవి నుంచి కురుమ సాయిబాబా తొలగింపు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 20/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని తొలగి స్తూ ఆ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుం ది. ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ ఘటన లో తీవ్ర ఆరోపణలుఎదుర్కొంటున్న మండ ల పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ను ఆ పార్టీ నుంచి తొలగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు ఓ ప్రకటనలో తె లిపారుఇందుకు సంబంధించిన ప్రకటనను ఆయన విడుదల చేశారు

**సోమార్పేట్ ఘటనపై తీవ్ర విచారం**

%ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో జరిగిన సంఘటన తన మనసును తీవ్రం గా కలిసి వేసిందని ఆ దుర్ఘటనలో గాయప డిన వారి బాధను కళ్లారా చూసినప్పుడు తానుమనోవేదనకుగురయ్యానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశా రు క్షతగాత్రులను స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం జరిగిందనివారి కు టుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి నట్లు తెలిపారుమండల కాంగ్రెస్ పార్టీ పదవి నుంచి కురు మ సాయిబాబా తొలగింపు..!ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ ఘటనపై పోలీసు విచారణ జరుగుతోందని ఆ ఘట నలో తమ పార్టీ మండల అధ్యక్షుడుపై ప్ర జల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో నైతిక భా ధ్యత వహిస్తూ పార్టీ మండలఅధ్యక్ష పదవి నుంచి కురుమ సాయిబాబాను తొలగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానంనిర్ణయం తీసుకోవ డం జరిగిందన్నారుఈ ఘటనలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి: పోలీస్ కమిషనర్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)
నేడు (21 వ తేదీన) జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ...ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %డ% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## సర్పంచ్ అశోక్ పటేల్ ను అభినందించిన మండల నాయకులు



మద్నూర్ / డిసెంబర్ 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామ యువ సర్పంచ్ అశోక్ పటేల్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించింది గౌరవం తో సన్మానం చేశారు. చిన్న వయస్సులో రాజకీయాల్లో రావడం తో ప్రత్యర్థులపై 343 ఓట్ల మెజారిటీ తో గెలపొందటం హర్ష దగ్గ విషయం అనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు తెలిపారు. మంచి స్వభావం, దయ గుణ కల్గిన మానత్వం కల్గిన ప్రజా సేవకుడు రాజకీయాల్లోకి రావడం శుభపరిమాణం అనీ తెలియజేశారు. మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ సర్పంచ్ అశోక్ పటేల్ కు శాలువా తో సన్మానం చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి అశోక్ పటేల్ గెలుపు ఒక గుర్రం సింహం లాగా ఉందని కొనియాడారు. యువత చూపు రాజకీయ సమీకరణాలు మార్పు దిశగా ఉన్నదని తెలిపారు. యువత రాజకీయాల్లో రావడం కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం కలుగుతుందని తెలిపారు. మెనూర్ గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజక వర్గంలో క్లిన్ స్విప్ చేస్కోవడం జరుగుతుందని తెలిపారు.నియోజక వర్గంలో గల నూతన మున్సిపాలిటీ బిచ్కుందలో అన్ని కౌన్సలర్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్కోవడం తో పాటు తొలి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలపొందటం జరుగుతుందని తెలిపారు. సీనియర్ పత్రిక రిపోర్టర్ సంగయప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ బాబా సెట్ అశోక్ పటేల్ కు అభినందించారు. సర్పంచ్ వెంబడి జూబ్రే సురేష్ తుకారాం గౌడ్, నాగనాథ్ జంషెడ్ వార్ మెనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## కొంతమంది అధికారులు వల్ల సింగరేణి కీర్తి ప్రతిష్టలు దెబ్బ తింటున్నాయి- ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ –

సింగరేణిలో కొంతమంది అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో సింగరేణి సంస్థ కీర్తి ప్రతిష్ట లు దెబ్బతింటున్నాయి, రిటైర్డ్ అయిన కార్మికులకి లాభాల వాటా, మరియు పిఎల్ఆర్ బోనస్ అనగా దీపావళి బోనస్ ఇవ్వటానికి క్వాటర్ ఖాళీ చేయాలని నిబంధన ఇదివరకు ఎప్పుడు సింగరేణిలో లేదు , రిటైర్డ్ అయిన కార్మికుడు క్వార్టర్ ఖాళీ చేయకపోతే ఒక గ్రాట్యూటీ మాత్రమే ఇదివరకు ఆపేవారు, కాకపోతే ప్రస్తుతం అధికారులు అనుసరిస్తున్న వ్యవహార శైలి చూస్తే కొత్త నిబంధనలు అని రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, మరియు దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఐటీయూసీగా మేము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, మరియు సింగరేణి సంస్థ యొక్క రూపాయలు గవర్నమెంట్ కి కోట్లల్లో ఇస్తున్నారు, విద్యుత్ సంస్థల నుండి సింగరేణి సంస్థకు వచ్చే 40 వేల కోట్లకు పైగా బకాయిలు సంస్థకి వచ్చే నిధులను మాత్రం రాబట్టడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మరియు సింగరేణి సంస్థ లేని జిల్లాలో కోట్లల్లో ఖర్చు పెడుతున్నారు , సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న పండగ కార్మికులు ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో వారి వారి ఏరియాలలో సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు, కాకపోతే ఈ సంవత్సరం సింగరేణి అవతరణ దినోత్సవ పండుగకి మాత్రం సంస్థలో పైసలు లేవని ఏరియా జిఎం కార్యాలయంలో మాత్రమే సింగరేణి సంస్థ యొక్క అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని కావాలని తక్కువ బడ్జెట్ కేటాయించి కొంతమంది అధికారులు కావాలని కార్మికులలో రెచ్చగొట్టే పద్ధతి చేస్తున్నారు అని సంస్థ యొక్క భవిష్యత్తు నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుక తప్పదని దీనిని మేము ఏఐటీయూసీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు

## చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులతో పాటు 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. మరే భారత ఆటగాడు కూడా కనీసం 1000 పరుగులు, 100 వికెట్లు తీయలేదు. సౌతాఫ్రికాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సంగతి తెలిసిందే. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన హార్దిక్.. తొలి 7 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. 16 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని భారత్ తరఫున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్‌లోనే 100 వికెట్లు మైలురాయి అందుకున్న హార్దిక్ పాండ్యా.. టీ20ల్లో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన తొలి పేస్ ఆల్‌రౌండర్‌గా చరిత్రకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ స్పిన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ 149 వికెట్లు, 2551 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నారు. మలేసియా స్పిన్ ఆల్‌రౌండర్ వీరణ్‌దీప్ సింగ్ 109 వికెట్లతో పాటు 3180 పరుగులు చేయగా.. అఫ్గానిస్థాన్ స్పిన్‌ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ 2147 పరుగులతో పాటు 104 వికెట్లు తీసాడు. జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా 102 వికెట్లతో పాటు 2883 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 101 వికెట్లతో 2002 పరుగులు చేశాడు.

# ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ..






- ఏసుక్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గం..
- ఏసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి..
- డాక్టర్ కాపా మురళీకృష్ణ నూతి సత్యనారాయణ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/20 వైరా ( అక్షరం న్యూస్)

వైరాలో లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ కంటి హాస్పటల్ నందు ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచం లోనిక్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని వారు తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు. పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది పేద వృద్ధులకు వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించారు తొలుత ఫాస్టర్ రెవరెండ్ వివిఎన్ లాజరస్ యపప్రాస్ పాస్టరేట్ చైర్మన్ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి నిర్వాహకులు బోధన చేసి కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు క్లబ్బుల సెక్రటరీలు కోశాధికారులు చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ ఉయ్యూరి రామకృష్ణ గద్దె నీరజ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత జాల మహాలక్ష్మి మరికంటి రాంగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు రంగా జనార్దన్ రావు గుమ్మ రోశయ్య తదితరులు పాల్గొన్నారు.








# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ ల అందచేత ...






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/20 వైరా (అక్షరం న్యూస్ )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన కీ. శే పుష్పాల జగన్నాథం బి ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు మరియు కుటుంభ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు( ఏకరూప దుస్తులు) ఉచితముగా అందించారు. వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల లో ప్రధమ, ద్వితీయ సంవత్సరము చదువుతున్న 70 మంది నిరుపేద విద్యార్థులకు 50 వేలతో ఏకరూప దుస్తులు ( యూనిఫామ్ ) కొని వారికి అందచేశారు..ఈ సందర్భంగా ఎస్ ఐ పి రామారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలములో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా శనివారం వైరా లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు తమ కుటుంభ సభ్యుల ఆధ్వర్యములో అందించామని, ప్రభుత్వ, పాఠశాలలో, కళాశాలలో చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ కుటుంబము అండగా ఉంటుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే పేద విద్యార్థులకు యూనిఫామ్ లు అందించిన వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.






# కార్పొరేట్‌కు దీటుగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

- అధునాతన సౌకర్యాలతో విస్తృత వైద్య సేవలు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక శ్రద్ధతో సామాన్యులకు హైదరాబాద్ స్థాయి వైద్యం
- రోజుకు 1000-1500 ఔట్‌పేషెంట్లు
- ఇన్‌పేషెంట్లతో నిండిపోతున్న జనరల్, ఎంసిహెచ్ విభాగాలు
- కంటికి రెప్పలా కాపాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్



**దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గత ఒక సంవత్సర కాలంలో అన్ని వైద్య విభాగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించి, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తోంది. మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ సమర్థ నాయకత్వం, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా సామాన్య ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చింది. రోజుకు సగటున 1000 నుండి 1500 మంది వరకు ఔట్‌పేషెంట్లు చికిత్స పొందుతుండగా, జనరల్ మరియు ఎంసిహెచ్ విభాగాలు ఇన్‌పేషెంట్లతో నిండిపోతున్నాయి. పక్క జిల్లాల నుంచి సైతం రోగులు పెద్దపల్లి ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు.

## ప్రసూతి వైద్య సేవల్లో సమూల మార్పు

గతంతో పోలిస్తే ప్రసూతి సేవలు అత్యంత మెరుగయ్యాయి. డెలివరీ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో తక్కువ డెలివరీలు, సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వంటి సమస్యలు ఉండగా, ప్రస్తుతం అవన్నీ అధిగమించబడ్డాయి. రోగుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ 24 గంటలూ ప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారా అందుబాటులో ఉంటున్నారు.

ప్రసవానంతర తల్లులకు ప్రతిరోజూ ఫోన్ కాల్స్ ద్వారా ఫాలోఅప్ చేస్తున్నారు. అవుట్ పేషంట్ రిజిస్ట్రేషన్ కేంద్రాల్లో సిబ్బంది రోగులను గౌరవప్రదంగా స్వీకరిస్తున్నారు. రోజూ ఇద్దరు గైనకాలజిస్టులు ఏ ఎన్ సి చెకప్‌లు నిర్వహిస్తున్నారు. ఏ సమయమైనా వచ్చిన గర్భిణులను తిరస్కరించకుండా అడ్మిషన్ తీసుకుంటున్నారు. టి ఏ హెచ్ శస్త్రచికిత్సలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. హెచ్బీఎస్ ఏజీ, హెచ్ఐవి పాజిటివ్ రోగులకు కూడా సురక్షిత డెలివరీలు నిర్వహిస్తూ, నవజాత శిశువులకు వెంటనే పీడియాట్రిషియన్ సేవలు, అవసరమైతే ఎస్ ఎన్ సి యు చికిత్స అందిస్తున్నారు.

## కంటి వైద్య సేవల్లో రాష్ట్రస్థాయి ప్రాభవం

కంటి వైద్య విభాగం గత ఏడాది కాలంగా అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. రోజుకు 80%-%100 మంది ఔట్‌పేషెంట్లకు సమగ్ర కంటి సంరక్షణ సేవలు అందిస్తున్నారు. నెలకు సగటున 145 ప్రధాన కంటి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. అర్హులైన రోగులకు ఉచితంగా కళ్లజోడ్లు, కరెక్టివ్ లెన్సులు అందిస్తున్నారు.

రాష్ట్రంలోని %ఎవ్వా% ఆసుపత్రులలో అత్యధిక కంటి శస్త్రచికిత్సలు పెద్దపల్లి ఆసుపత్రిలోనే జరుగుతుండగా, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి తర్వాత అత్యధిక సర్జరీలు నిర్వహిస్తున్న ఆసుపత్రిగా ఇది నిలుస్తోంది.

## ఆర్థోపెడిక్ సేవల్లో గణనీయమైన పురోగతి

ఆర్థోపెడిక్ విభాగంలో ఇద్దరు సీనియర్ సర్జన్లతో సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. గతంలో నెలకు 5%-%10 శస్త్రచికిత్సలు మాత్రమే జరిగేవి కాగా, ప్రస్తుతం నెలకు 35%-%40 ప్రధాన సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## చిన్న పిల్లల వైద్య సేవలు ... ఎస్ ఎన్ సి యు కీలక భూమిక

పిల్లల ఓపిడి సంఖ్య పెరిగింది. ఎస్ ఎన్ సి యు విభాగం సమర్థవంతంగా పనిచేస్తోంది. రోగులకు అవసరమైన అన్ని మందులు, ల్యాబ్ సేవలు ఆసుపత్రిలోనే అందుతుండటంతో బయట మందులు కొనాల్సిన అవసరం లేదు. రోజుకు సుమారు 125 మంది పిల్లలకు, నెలకు దాదాపు 320 మంది చిన్నారులకు చికిత్స అందిస్తున్నారు.

## జనరల్ సర్జరీ..ఆధునిక వైద్య విధానం

జనరల్ సర్జరీ విభాగంలో క్రిటికల్ మరియు లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. నెలకు 15%-%20 మేజర్ సర్జరీలు, 3 లాపరోస్కోపిక్ సర్జరీలు నిర్వహిస్తున్నారు.

## జనరల్ మెడిసిన్..ఆసుపత్రికి ప్రాణాధారం

ఇద్దరు జనరల్ మెడిసిన్ వైద్యులు, ఇద్దరు ఛాతీ వైద్యులతో అన్ని వయసుల రోగులకు అత్యవసర, దీర్ఘకాలిక వ్యాధులకు సమగ్ర చికిత్స అందిస్తున్నారు.

## రేడియాలజీ సేవలు 24 /7 నమ్మకమైన నిర్ధారణ





















నెలకు 1900%-%2000 అల్ట్రాసౌండ్ స్కాన్‌లు, సుమారు 200 టిఫ్ఫా స్కాన్‌లు నిర్వహిస్తున్నారు. ఇద్దరు రేడియాలజిస్టుల సేవలతో పాటు 24 గంటల ఎక్స్‌రే సౌకర్యం అందుబాటులో ఉంది.

## దంత, కార్డియాలజీ, ఫిజియోథెరపీ సేవలు

దంత విభాగంలో నెలకు 350%-%400 చికిత్సలు జరుగుతున్నాయి.ఇటీవల ప్రారంభమైన కార్డియాలజీ విభాగంలో నెలకు 200 2%ఞ% ఎకోలు, 500 ఈసీజీలు నిర్వహిస్తున్నారు.

ఫిజియోథెరపీ విభాగంలో అన్ని ఆధునిక పరికరాలతో నెలకు సుమారు 600 మంది రోగులకు సేవలు అందుతున్నాయి.

## ల్యాబ్, పోస్ట్‌మార్టం, డయాలిసిస్ సేవలు

తెలంగాణ డయాగ్నొస్టిక్ సేవల్లో టర్న్‌అరౌండ్ టైం తగ్గడంతో పరీక్షల సంఖ్య పెరిగింది.మార్చురీ రూమ్ పరిశుభ్రంగా ఉండగా, నెలకు 20%-%25 పోస్ట్‌మార్టంలు జరుగుతున్నాయి. ఐదు పడకల డయాలిసిస్ యూనిట్‌లో 33 మంది లబ్ధిదారులు రోజూ సేవలు పొందుతున్నారు.

## పరిశుభ్రత, సౌకర్యాలు ప్రజల నమ్మకం

వార్డులు, థియేటర్లు, వాష్‌రూమ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంది. ఇండోర్ ప్లాంట్లు, క్యాంటీన్, పిల్లల ప్లే జోన్, ప్రత్యేక తల్లిపాలు గదులు, అన్ని ఓ పి లలో ఏసీలు ఏర్పాటు చేయడంతో ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.

## భవిష్యత్ ప్రణాళికలు

### త్వరలో సూపర్ స్పెషాలిటీ సేవలు

**... ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్**

భవిష్యత్తులో ఆసుపత్రి మెరుగుపరచడానికి నూతన ప్రాణాలేఖలు చేపట్టడంతో పాటు సూపర్ స్పెషాలిటీ స్థాయిలో మరింత సేవలు మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

త్వరలోనే రూ.20 కోట్ల విలువైన ఎంఆర్ఐ సిటీ స్కాన్ల తో పటు వెంటిలేటర్ల ఎక్విప్మెంట్ అందుబాటులోకి రానుందనీ



వివరించారు. అలాగే మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు ప్రారంభించనున్నారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి పేషెంట్ ను కంటికి రెప్పలా చూసుకుంటా మని,ఏ ఒక్క పేషెంట్ కూడా అసంతృప్తితో ఇంటికి వెళ్లకూడదు అన్న లక్ష్యంతో ఆసుపత్రి యంత్రాంగం పూర్తి బాధ్యతతో పని చేస్తోందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

# "ఫెర్టిలైజర్ యాప్" పై విస్తృత అవగాహన కల్పించాలి

- ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల (అక్షరం న్యూస్): డిసెంబర్ 20

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లిఫెర్టిలైజర్ యాప్లి పై విస్తృత అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ లక్ష్యం తదితర అంశాలపై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "ఫెర్టిలైజర్ యాప్" రైతులు డౌన్ లోడ్ చేసుకునేలా చూడాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఫెర్టిలైజర్ యాప్ వివరాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అలాగే హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ



పరిధిలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, పీఏసీఎస్ లలో ఎరువుల విక్రయాలు, నిలువ, ఎంత స్టాక్ ఉందో రోజూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగుతో లాభాలను వివరించాలని, సబ్సిడీలు, ప్రోత్సహకాలు, పంట ఉత్పత్తులకు మద్దతు ధర, అందుబాటులో ఫ్యాక్టరీ ఉందని విషయాలు తెలుపాలని, సాగుతో లాభాలు తెలియజేసి సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. పలువురు వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు ఆయిల్ పామ్ పెంపునకు కృషి చేస్తుండడంతో వారిని అభినందించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులకు జిల్లాలో ఇప్పటికే పంట ఉత్పత్తులు వచ్చిన రైతుల క్షేత్రాలు చూపించాలని, అలాగే సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుపై పీఏసీఎస్ లలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ, నాంపల్లి, గంభీరావుపేట, అల్మాస్పూర్, సనుగుల, ఇల్లంతకుంట పీఏసీఎస్ లు ఎఫ్ పీ ఓ లకు ఎంపిక కాగా, ఆయా పీఏసీఎస్ ల బాధ్యులను అభినందించారు. రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ.. వ్యాపారంలోనూ వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ తదితరులు ఉన్నారు.



## బీహార్ రాష్ట్రం లోనీ కాహేల్గామ్‌లో

# కొనసాగుతున్న ఐఎఫ్టియు జాతీయ జనరల్ కౌన్సిల్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 జిల్లా అక్షరం న్యూస్

బీహార్ రాష్ట్రంలోని భాగల్పూర్ జిల్లా కహాల్గావ్ (ఎన్టీపీసీ) హాలు లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్ కు అపర్ణ ఐ ఎఫ్ టీ యు జాతీయ అధ్యక్షురాలు అధ్యక్షత వహించక ప్రారంభ ఉపన్యాసం లిఫారుక్ అలీ భాగల్పూర్ యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ ఛాన్సలర్‌లి మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం కోసం మీరు చేస్తున్న పోరాటాలు మరింత బలపడాలని అన్నారు.ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాలు బీహార్ లో పెట్టినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. మీ జనరల్ కౌన్సిల్ రెండు రోజులపాటు విజయవంతం కావాలని కోరుతున్నాను అన్నారు. అలాగే లిప్రధాన వక్త కోలిన్ గొంజాల్వెస్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిలి. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం జరిగిందనీ ఇది




కార్మిక వర్గానికి ఉరి తాళ్ల లాంటివి అన్నారు. ఇప్పటికే అన్ని పరిశ్రమలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో కార్మికుల రిక్రూట్ చేస్తున్నారు. ఈ కార్మికులకు వేతనాలు ఇతర సరైన చట్టబద్ధమైన హక్కులు ఏవి అమలు కావడం లేదు అన్నారు. అలాగే పని ప్రదేశాలలో మహిళ కార్మికులని చూడకుండా సీసీ కెమెరాలు పెట్టి పర్యవేక్షిస్తున్నారు. కనీసం ఐదు పది నిమిషాలు రెస్ట్ తీసుకునే పరిస్థితులు కూడా లేనటువంటి పరిస్థితికి కార్మికులు నెట్టబడుతున్నారు అన్నారు.మీకు ఈ జనరల్ కౌన్సిల్ ద్వారా నేను ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దయేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం టి. శ్రీనివాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ని వేదికను ప్రవేశ పెడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, పి ప్రసాద్, పుల్విందర్ సింగ్ మాట్లాడారు.పెద్దపల్లి జిల్లా నుండీ ఏ వెంకన్న, ఈ నరేష్ లతోపాటు వివిధ రాష్ట్రాల నుండి డెలిగేషన్ పాల్గొన్నారు.



## ప్రశంస పత్రం అందుకున్న తాసిల్దార్ కు ప్రత్యేక అభినందనలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-20 అక్షరం న్యూస్‌బీ

ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు కు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి



జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం లో ముందంజలో ఉందని, ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## చనిపోయిన హోం గార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

- ప్రజా భద్రత కోసం పనిచేసి మరణించిన సిబ్బంది కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యత : అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోంగార్డ్ కె.చంద్రయ్య-166 కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి అదనపు డైరెక్టర్ జనరల్ హోంగార్డ్స్ స్వాతి లక్రా గారు మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ వారి కార్యాలయంలో హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అంద చేశారుఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ ఐ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రానికి నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ శనివారం మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే దాసరిమనోహర్ లిరెడ్డి నిలి పెద్దపల్లి దాసరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కనకి రెడ్డి సతీష్ ను శాలువాతో సన్మానం చేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా దాసరి మాట్లాడుత గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కుమార్,శ్యామ్, నాగరాజు, రమేష్, శ్రవణ్, సదానందం, తోపాటు ధనలక్ష్మి మరియు నాయకులు పాల్గొన్నారు

## కాపులపల్లి గ్రామ నూతన పెరక సంఘం కార్యవర్గం ఏర్పాటు



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్,

కాపులపల్లి గ్రామ పెరక సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంఘ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో బోడకుంట శంకర్‌ను నూతన అధ్యక్షుడిగా, నల్లపు తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని పెరక సంఘం అభివృద్ధి, సంఘ సంక్షేమం, సామాజిక ఐక్యత లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బోడకుంట శంకర్ మాట్లాడుతూ, సంఘ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పెరక సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నల్లపు తిరుపతి మాట్లాడుతూ, సంఘ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించి సభ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పెరక సంఘానికి చెందిన పలువురు సీనియర్ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



## ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసిన వైరా కమిషనర్ గురులింగం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20/వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ కమిషనర్ గురులింగం శనివారం వైరాలో పలు ప్లాస్టిక్ షాపుల అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిహెచ్ బ్యాంకు సమీపంలో ఉన్న మార్వాడి షాప్ లో అక్రమంగా నిలవంచిన ప్లాస్టిక్ నిలవలను గుర్తించి వాటిని సీట్ చేశారు. .అనంతరం షాపు నిర్వాకుడికి ఫైన్ విధించారు .ఈ సందర్భంగా కమిషనర్ గురులింగం మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం ఉన్నదని ఎవరైనా ప్లాస్టిక్ ఊర్లో గ్లాసులు షాపుల్లో అమ్మకాలు చేసిన అట్టి షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు పోలీసు వారు సహకారంతో కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఫైన్ వేయటం జరుగుతుందని తెలిపారు .మన ప్రాంత శుభ్రతకు ప్లాస్టిక్ అనే భూతాన్ని తరిమికొట్టేందుకు అందరూ ముందుకు రావాలని చేయి చేయి కలుపుదాం ప్లాస్టిక్కు పారదళదాం అనే నినాదంతో ప్రతి ఒక్కరికి ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార సముదాయాలు నిర్వాహకులు ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని ప్లాస్టిక్ అమ్మకాలు చేయవద్దని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి వీరన్న ,వెంకటరావు ,నాగరాజు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిని రాయితో కొట్టి గాయపరిచిన నిందితుడు పైన కేసు

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 20/అక్షరం న్యూస్ :-వ్యక్తిని రాయి తో కొట్టి గాయపరిచిన నిందితుడి పైన కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్న పి నరేష్ సెకండ్ ఎస్ఐ కేసముద్రం పోలీస్ స్టేషన్ బాదితుడు మరియు అతని భార్య తెలిపిన వివరాలప్రకరం ఈనెల 19న రాత్రి 10 30 గంటలకు కేసముద్రం మండలం మహమూద్‌పట్నం గ్రామంలో జరిగింది. 19 న రాత్రి సమయంలో బాదితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్నప్పుడు, ఎవరో తన ఇంటి ముందు బిగ్గరగా అరవడం వినిపించి, అతను మరియు అతని భార్య ఇద్దరు బయటకు వెళ్లి చూడగా వాళ్ళ గ్రామానికే చెందినా పిట్టల విజేందర్, తండ్రి నర్సయ్య, వయస్సు: 35 సంవత్సరాలు, కులం: ముదిరాజ్,వృత్తి,వ్యవసాయం నివాసం,మహమూద్‌పట్నం వారి ఇంటి ముందు నిలబడి ఉండి వాళ్లకు గతంలో ఉన్న గొడవల కారణంగా బాదితున్ని అతని భార్యని అత్యంత అసభ్యకరమైన భాషలో దూషించాడు.బాదితుడు గుండెపూడి వెంకన్న,తండ్రి యాకయ్య,వయస్సు 35 సం కులం: రజక,వృత్తి, వ్యవసాయం,నివాసం,మహమూద్‌పట్నం,ఎవరిని తిడుతున్నావనిఅతన్ని ప్రశ్నించాడు.దాంతో విజేందర్ కోపంతో ఊగిపోయి, సమీపంలో ఉన్న రాయి తీసుకుని అకస్మాత్తుగా అతనిపై దాడి చేసి అతని తలపై కొట్టాడు.ఫలితంగా అతని తలపై గాయాలయ్యాయి. అతని భార్య కేకలు విని నిందితుడు విజేందర్ అక్కడి నుండి పారిపోయాడు.ఇట్టి ఘటన పై బదితుని భార్య గుండెపూడి నాగమణి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కేసముద్రం సెకండ్ ఎస్ఐ పి.నరేష్ తెలిపారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్



హైదరాబాద్ / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్ -

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలోని 317 గ్రామపంచాయతీలకు గాను 212 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుచుకోవడం జరిగినది అని ఈ విషయంపై పూర్తిస్థాయి రిపోర్టును వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ శనివారం హైదరాబాద్ లో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, విశ్వనాథం సచిన్ సావంత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు నివేదికను అందించడం జరిగినది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన బిజెపి ఆఫీసుల ముందు చేపట్టిన ధర్నా యొక్క పూర్తి వివరాలను ధర్నా యొక్క పరిస్థితిని ఇన్చార్జిలకు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు వివరించడం జరిగినది. అదేవిధంగా రేపు అన్ని మండలాలలో జరగనున్న పనికి ఆహార పథకం లోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం పై నిరసిస్తూ చేపట్టబోయే కార్యక్రమాలను కూడా వివరించడం జరిగినది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశం మేరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం యొక్క ఫలాలను కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచే విధంగా పనిచేస్తానని మీనాక్షి నటరాజన్ కి మహేష్ కుమార్ గౌడ్ గార్లకు కార్యదర్శులకు వివరంగా తెలుపుతూ మరి ముఖ్యంగా మహమ్మద్ అయూబ్ తన మీద నమ్మకంతో వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన వీరందరికీ మరొకసారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది.

## యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





- ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడకుండా చర్యలు..
- మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)

యాప్ ద్వారా యూరియా కొనుగోలు, విక్రయం సులభతరం అవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువులు డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న యూరియా రైతులకు పారదర్శకంగా చేరాలని భావించిన ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.యూరియా బుకింగ్ యాప్ నందు రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతో లింక్ చేసుకున్న ఫోన్ నెంబర్ తో లాగిన్ కావాలని అన్నారు. పాస్ పుస్తకంతో ఫోన్ నెంబర్ లాగిన్ కాని పక్షంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించ డం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకొని వెళ్లవచ్చని అన్నారు.ఎకరంలోపు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒక దఫాలో, ఒక ఎకరం నుంచి 5 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు రెండు దఫాలలో, 5 నుంచి 20 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు నాలుగు దఫాలలో అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగు తుందని, ప్రతి దఫా సరఫరాకు మధ్య 15 రోజుల గ్యాప్ ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి



స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా యూరియా విక్రయాలు జరుగుతాయని, ఎరువుల డీలర్ లు తమ వద్ద అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను తమ లాగిన్ ఐడిలో నమోదు చేయాలని, ఎరువుల డీలర్లు రెగ్యులర్ గా ఎప్పటి కప్పుడు స్టాక్ వివరాలను అప్ డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా పెండింగ్ ఉంది అనడంలో అదనపు కలెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. మన రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ఎటువంటి సమస్య లేదని, ఇతర ప్రాంతాల నుంచి ఎట్టి పరిస్థితులలో ధాన్యం అనుమతించవద్దని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మరొక సారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, డీసీఓ గంగాధర్, ఎరువుల డీలర్లు, రైతులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం..

- పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో..
- వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు..
- టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/20 (అక్షరం న్యూస్)

ఖమ్మం : జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబల్యూ జెఎఫ్) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

### త్వరలో అక్రిడిటేషన్ కార్డులు..

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జిఓ) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

### ఇళ్ల స్థలాలపై స్పష్టత..

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.సమిష్టిగా ముందుకు సాగాలి..టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.సమిష్టిగా ముందుకు సాగాలి..టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు....

- పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న.. తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)



కూసుమంచి/పాలేరు : రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

### అధికార హెూదా మరచి..

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు.





ఒక రాష్ట్ర మంత్రి హెూదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

### పాలేరు శోకసంద్రం...

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. “పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది” అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది...

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ – :భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. సమసమాజ స్థాపన,సమానత్వం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా,దేశ



ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు. సమాన హక్కులు, మానవ గౌరవం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందని వివరించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు,దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని,వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు,ఆలోచనలకు,మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు. న్యాయవృత్తిలో నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం, న్యాయస్థానాల విధులు,చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు. అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిర్భవిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ,న్యాయవాదుల హక్కులు, సమస్యలు,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు.

ఈకార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత,న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత,రాజేందర్,సుచరిత,రవికుమార్,వినయ్ కుమార్,సూరెడ్డి,లక్కినేని సత్యనారాయణ ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్,దేవరాజ్ గౌడ్,లక్ష్మీదేవి,సైనీ నాగేందర్,అదనం కామర్ తదితరులు పాల్గొన్నారు.



# పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం హార్దిక్ పాండ్యానేనని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఎక్కువ ప్రభావం చూపాడని చెప్పుకొచ్చాడు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం హార్దిక్ పాండ్యానేనని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఎక్కువ ప్రభావం చూపాడని చెప్పుకొచ్చాడు.నిజాయితీగా చెప్పాలంటే జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఈ సిరీస్‌లో ఎక్కువ ప్రభావం చూపాడు. బుమ్రా ప్రతిభను తక్కువ చేసి మాట్లాడటం నా ఉద్దేశం కాదు. కానీ ఈ సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం హార్దిక్ పాండ్యా. ఈ రాత్రి అతను ఆడిన ఇన్నింగ్సే మా విజయవకాశాలను దెబ్బతీసింది. తొలి మ్యాచ్‌లో కూడా భారత్ కష్టాల్లో ఉన్నప్పుడు అతను వచ్చి కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మాట్‌లోనే అత్యుత్తమ ఆటగాళ్లలో హార్దిక్ పాండ్యా ఒకడు అనడానికి ఈ సిరీసే నిదర్శనం. అతని ప్రదర్శన టాప్‌లో ఉంది. ఈ సిరీస్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఎవరో నాకు ఇంకా తెలియదు కానీ, అది అతనే కాకపోతే నేను చాలా ఆశ్చర్యపోతాను. కాబట్టి, రెండు జట్ల మధ్య అతనే అతిపెద్ద తేడా'అని షుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా(25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు.

## ఖమ్మం. రవాణా శాఖ కార్యాలయంలో

# అవినీతి నిరోధక శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు..



- ఏజెంట్ల దగ్గర పట్టుబడ్డ సుమారు 70,000 నగదు..
- ఏజెంట్లనుంచి పలు డాక్యుమెంట్స్ తో
- పాటు ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్ కార్డును
- స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు..
- రవాణా శాఖ అధికారులు విచారిస్తున్న



- ఏసీబీ అధికారులు..


ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్) ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో పలువురు ప్రైవేటు వ్యక్తులను ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులు,ఏజెంట్ల దగ్గర నుంచి సుమారు 70,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏజెంట్లనుంచి పలు డాక్యుమెంట్స్ తో పాటు ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్ కార్డును ఏసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రవాణా శాఖ కార్యాలయంలో లాప్ టాప్, మొబైల్స్, పలు



డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. రవాణా శాఖ అధికారులను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ప్రభుత్వ అధికారులువాళ్ళు చేయాల్సిన పనికి లంచం



డిమాండ్ చేస్తే ఏసీబీకు ఫిర్యాదు చేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా ఏసిబి డిఎస్పి రమేష్ సూచించారు. ప్రజల్లో అవేర్నెస్ కోసం డిసెంబర్ 3



నుంచి 9 వరకు అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో



వారోత్సవాలు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే 24 గంటల టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఫిర్యాదు చేయాలని డి.ఎస్.పి విజ్ఞప్తి చేశారు.



# ఉత్తర, దక్షిణ భారత దేశానికి అనుసంధానం ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- కొత్త సంవత్సరంలో సంతోషదాకరమైన
- ట్రాపిక్ ఫ్రీ నేషనల్ హైవే ప్రయాణం..
- సంక్రాంతి నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి....
- ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్.ఓ.బీ నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసిన మంత్రి తుమ్మల..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 20 (అక్షరం న్యూస్) ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశానికి అనుసంధానం చేసే ప్రత్యేక మార్గంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పై మంత్రి, అధికారులకు పపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి సంక్రాంతి నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు.ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, రాజమండ్రి వరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సంక్రాంతి నాటికి పూర్తియితే హైదరాబాద్ నుండి రాజమండ్రి వైజాగ్ వెళ్ళే వారు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి హైవే పై 150 కిలో మీటర్ల



ప్రయాణం ఆదా అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నేషనల్ హైవే లు ప్రగతి బాటలు వేస్తాయి మంత్రి ధీమా వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో సంక్రాంతి నాటికి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి



చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.కొత్తసంవత్సరంలో కొత్త నేషనల్ హైవ్ పై ప్రయాణం సంతోషదాయకంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ లో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి



**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని .**



భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్ – : కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐ లో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామపంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ కుటుంబం లోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నారు. మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర్ణచంద్రరావు, అజ్మీర రాములు నాయక్, బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్పతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర కృష్ణ, తేజవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609